క్లుప్తంగా

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు




కొండపి/ కందుకూరు రూరల్: ప్రజలకు వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కందుకూరు ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ పసిడి పంటలతో ప్రతి ఇళ్లు కళకళలాడాలని ఆకాంక్షించారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1.53 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,53,398 ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ ఎస్‌జీఆర్ నరసింహబాబు తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.40,240, లడ్డుప్రసాదాల అమ్మకంద్వారా రూ.30,180, ఆలయంవద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.82,978 వచ్చినట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు


హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, యూత అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, వైస్ సర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలీ, కలుకూరి చిన్న, వనుకూరి రామిరెడ్డి, ఎంపీటీసీ రుద్రపాటి రాజు, కె.నారాయణ, కొండంరాజు, వంగేపురం గురువయ్య, క్రిష్ణమూర్తి, చిట్యాట నాగార్జునరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, మల్లెల వెలుగొండయ్య, దానియేలు ఎలిక తిరుపతయ్య పాల్గొన్నారు.

మంత్రి స్వామికి ప్రధానోపాధ్యాయుల వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

టంగుటూరు: రానున్న ఉపాధ్యాయుల బదిలీల్లో 2023లో ప్రమోషన్ పొందిన ప్రధానోపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని పలువురు ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ మేరకు సోమవారం మండలంలోని తూర్పునాయుడుపాలెంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పఠాన్ మహబూబ్‌ఖాన్, యాతం శ్రీనివాసరావు, ఎల్ శ్రీనివాసరావు, పి.కృష్ణప్రసాద్,. రామిరెడ్డి, రాఘవ, సునన్నకుమార్, షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

నా మంచి మాట శతకం ఆవిష్కరణ


శతకం ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

కందుకూరు: పట్టణంలోని జనార్దనస్వామి కళ్యాణ మండపంలో అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక ఆధ్వర్యంలో గణపతిరాజు వెంకట శేషగిరిరావు రచించిన ‘నా మంచి మాట’ నీతి పద్య శతకం సోమవారం ఆవిష్కరించారు. కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షుడు నూనె అంకమ్మరావు ఈ శతకాన్ని ఆవిష్కరించారు. ఈ శతకంపై దండోర దాసు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కవిగా కళాకారుడిగా నాటక రచయితగా శతక పద్య రచయితగా శేషగిరిరావు లబ్ధ ప్రతిష్టులని కొనియాడారు. శతకం రచయితకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళ్యాణీ భారతి అధ్యక్షుడు వీవీ శేషయ్య, జాషువా సాహిత్య, సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, రావులకొల్లు వెంకటేశ్వర్లు, నాగరాజు, విప్రనారాయణ, ఏవీఆర్. మూర్తి, బండి గోవిందయ్య, డి.అనూరాధ, వీర రాఘవులు, సింగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా భోగి కాంతులు


మర్రిపూడిలో భోగిమంటలు


సింగరాయకొండలో భోగిమంటలు


సీఎస్‌పురంలో భోగిమంటలు వేస్తున్న యువకులు


పొన్నలూరులో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు


కనిగిరిలో భోగి మంటల వద్ద చిన్నారులు

పామూరు: భోగి పండుగను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉద్యోగ, ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా పండుగకు సొంత గ్రామాలకు చేరుకున్నారు. సోమవారం వేకువజామునే నిద్ర లేని ఇళ్ల ముందు భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్థానిక మదన వేణుగోపాలస్వామి, వల్లీ భుజంగేశ్వర స్వామి, వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి, సత్యనారాయణస్వామి, సాయిబాబా, మహాలక్ష్మి, అయ్యప్ప ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంవద్ద వాసవీక్లబ్, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో భోగిమంటలు వేశారు. మదన వేణుగోపాలస్వామి ఆలయంవద్ద ఈఓ గిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో భోగిమంటలు వేశారు.

పొన్నలూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో భోగి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తాటాకులు, ఇంట్లోని పాత వస్తువులను సైతం భోగి మంటల్లో వేసి చలికాగారు. కొంత మంది భోగిమంటల్లోనే నీరుకాసి తమ పిల్లలకు భోగి పండ్లు పోసి స్నానం చేయించారు.ఇళ్ల ముందు అందమైన రంగువల్లులతో, గొబ్బెమ్మలు, వీధుల్లో హరిదాసుల సంచారంతో గ్రామాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో భోగి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. వేకువజామునే ఉత్సాహంగా భోగిమంటలు వేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోన, తిరుమలనాథస్వామిఆలయం, స్థానిక కామాక్షీసమేత చంద్రమౌళీశ్వరస్వామి, వడ్డెపాలెంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మర్రిపూడి: మండలంలో భోగి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంటా వేకువజామునే భోగి మంటలు వేసుకున్నారు. అనంతరం ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఇళ్ల ముందు తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

కనిగిరిరూరల్: సంక్రాంతికి పండుగకు తెలుగు లోగిళ్లు ముస్తాబయ్యాయి. తొలి రోజు భోగి వేడుకలను ప్రతి ఇంటా ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఇళ్ల ముంగిట భోగభాగ్యాల భోగిని వెలిగించారు. ఇళ్ల ముందు అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. అనంతరం ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు.

కనిగిరిరూరల్: స్థానిక సాయిబాబా గుడిలో సోమవారం భోగి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. వేద పండితుల ఆశీర్వచనంతో చిన్నారులకు భోగి పండ్లు పోసే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రీ, ఏసీ చెంచులు మండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో గోదాదేవి కళ్యాణోత్సవం నిర్వహించారు. పాతసింగరాయకొండ వరాహాలక్ష్మీ నరశింహస్వామి దేవస్థానం, రైల్వేస్టేషన్ రోడ్డులోని కోదండరామస్వామి దేవస్థానంలో గోదాదేవి కళ్యాణోత్సవం కనులపండువగా సాగాయి. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

టంగుటూరు: మండలంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే ఇళ్ల ముందు భోగి మంటలు వేశారు. భోగి మంటల్లోనే నీరు కాచుకొని పిల్లలకు భోగి పండ్లు పోసి స్నానం చేయించి, ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. వల్లూరమ్మ దేవస్థానంలో భోగి మంటలు, సాయంత్రం భోగి పండ్లతో చిరంజీవులకు అర్చకస్వాములతో ఆశీర్వచనం ఇప్పించారు. ఈలయ ఈఓ రమేష్, కోయా మోహనరావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: భోగి పండుగను మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే ఆనందోత్సాహాలతో భోగి మంటలు వేశారు. అనంతరం ఇళ్ల ముందు అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. దూర ప్రాంతాల నుంచి బంధువులు, కొత్త అల్లుళ్లతో గ్రామాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

ఉలవపాడు: మండలంలో భోగి పండుకను వైభవంగా జరుపుకున్నారు. ఇంటిల్లిపాది సంతోషంగా భోగి మంటల వెలుగుల్లో కాగుతూ సంతోషంగా మంటలు వేశారు. అనంతరం ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఇళ్ల ముందు రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


మదనగోపాలపురంలో భోగి మంటలు వేస్తున్న యువకులు


ఉలవపాడులో భోగి మంటలు


బాబా దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో చిన్నారులు, తల్లి దండ్రులు


వల్లూరమ్మ దేవస్థానంలో భోగి మంటలు


కోదండరామస్వామి దేవస్థానంలో గోదాదేవి కళ్యాణోత్సవం


సింగరాయకొండలో ఆకట్టుకున్న మహిళల కోలాటం

గుండెపోటుతో వైఎస్సార్ సీపీ నేత సిద్ధమూర్తి మృతి


సిద్ధమూర్తి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఇతర నేతలు

పామూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సిద్ధమూర్తి వెంకట నారాయణరెడ్డి(59) సోమవారం వేకువజామున చెన్నైలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సపొందుతూ గుండెపోటుతో మృతిచెందారు. మూడు రోజులుగా ఆయనకు స్వల్ప అస్వస్థత చోటుచేసుకోగా ఒంగోలు తరలించారు. డాక్టర్ల సలహా మేరకు ఆదివారం సాయంత్ర చెన్నైలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స ప్రారంభించిన కొద్దిసేపటిలోనే ఆయన గుండెపోటుతో మృతి చెందారు. మృతదేహాన్ని స్వగ్రామమైన ఇనిమెర్లకు తీసుకువచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, బంధుమిత్రుల అశ్రునయనాల నడుమ అంతిమసంస్కారాలు నిర్వహించారు. సిద్ధమూర్తి భౌతికకాయానికి మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, రాష్ట్ర సమగ్రశిక్ష అదనపు సంచాలకుడు కె.రవీంద్రనాథ్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, యాదాల వెంకటసాయికిరణ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్‌లు బైరెడ్డి జయరామిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

విద్యుత్ బిల్లులు దహనం


భోగి మంటల్లో కరెంట్ బిల్లులు దహనం చేస్తున్న సీపీఎం నేతలు

కనిగిరిరూరల్: కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులను పెంచడాన్ని నిరసిస్తూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. స్థానిక ఒకటో వార్డులో జరిగిన కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు విద్యుత్ చార్జీలను పెంచమని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి రాగానే వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపుతున్నారన్నారు. విద్యుత్ బిల్లులు తగ్గించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు మాలకొండయ్య, నరేంద్ర, ఏడుకొండలు, లక్ష్మీ, ప్రసన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ బిల్లులను భోగిమంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఎస్‌పురంలో, రత్నారెడ్డి ఆధ్వర్యంలో అరివేములలో అదేవిధంగా పలుగ్రామాల్లో బిల్లులు కాల్చివేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్.తిరుపతిరెడ్డి, బి.రత్నం, పాదిలి నరసింహులు, థామస్ తదితరులు పాల్గొన్నారు.

కొండపి: పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని మట్టపాలెం, పెరిదేపి, కొండపి లలో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు పాల్గొన్నారు.

కాళహస్తీశ్వరునికి అన్నాభిషేకం


కాళహస్తీశ్వరునికి అన్నాభిషేకం


కరేడులో గ్రామోత్సవం

ఉలవపాడు: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా కరేడులో వెలసిన కాళహస్తీశ్వరస్వామికి సోమవారం అన్నాభిషేకం నిర్వహించారు. జ్ఞాన ప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అభిషేకం జరిపించారు. అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శనమిచ్చారు. తదుపరి కాళహస్తీశ్వరునికి గ్రామోత్సవం కనులపండువగా సాగింది. ఉలవపాడులోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కూడా అన్నాభిషేకం చేశారు.

భైరవకోనకు పోటెత్తిన భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రానికి సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా జలపాతంలో స్నానమాచరించి అనంతరం త్రిముఖ దుర్గాదేవి, కాలభైరవ, నగరేశ్వర, భర్గలేశ్వర ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. దేవస్థాన ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యాంసుందర్‌రాజు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు.

ఘనంగా శివ ముక్కోటి వేడుకలు


కె.ఉప్పలపాడులో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి అభిషేకం

కొండపి: మండలంలోని కె.ఉప్పలపాడు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో సోమవారం తెల్లవారుజాము నుంచి శివ ముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 12 గంటల నుంచి 6 గంటల వరకు స్వామిని వివిధ అభిషేక ద్రవ్యాలతో పూజించారు. ధృశమాసం ఆరుద్ర నక్షత్రం శివుని జన్మ నక్షత్రం కావడంతో శివ ముక్కోటిగా భావించి వేడుకలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు రాఘవేంద్ర శర్మ తెలిపారు. స్వామికి అన్ని అభిషేకాలు పూర్తిగా చేసిన తర్వాత అన్నంతో అభిషేక చేయడం ప్రత్యేకతన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి పూజల్లో పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని పంచలింగాల కొండ, రామలింగేశ్వర స్వామి, పెద్ద ఇర్ల పాడు గ్రామంలోని మహారుద్రపీఠంలో భక్తులు పోటెత్తారు. ఆలయంలో భక్తులు విశేషంగా 1116 శివలింగాలకు పాలాభిషేకం చేశారు. అర్చకులు పలుకూరి సుబ్బారావు స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉత్సాహంగా మహిళల ఆటల పోటీలు


ముగ్గుల పోటీల్లో మహిళలు

కనిగిరిరూరల్: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా కాలనీలో సోమవారం వివిధ రకాల మహిళా ఆటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, కుర్చీల పోటీలను ఎంతో ఉత్సాహంగా సాగాయి. ఈ ఆటల పోటీలను 20వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి దీప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఉత్సాహ పరిచేందుకు మహిళా సమాఖ్యలు, ప్రజా సంఘాలు ముగ్గుల పోటీలు నిర్వహించడాన్ని కొనియాడారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు రాచూటి అంజమ్మ, సీహెచ్ పవన్‌కుమార్, సయ్యద్ ఇర్రాజ్, సబీహా, పుట్టా సుబ్బారావు, నజీముద్దీన్, ఖాశింపీరా, జీపీ రామారావు, గుజ్జుల బాలిరెడ్డి, పందిటి మోహన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

లింగసముద్రం: పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం అవసరమని ప్రధానోపాధ్యాయుడు యు.మాధవరావు అన్నారు. స్థానిక కమ్మిశెట్టి రామాయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో రూ.1.70 లక్షలతో సైకిల్ స్టాండ్ నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.

పేదలకు బియ్యం పంపిణీ


బియ్యం పంపిణీ చేస్తున్న సభ్యులు

కనిగిరిరూరల్: మదర్ థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో చెరుకూరి వెంకట నారాయణ ఆర్థిక సాయంతో పాతూరులోని నిరుపేద కుటుంబాలకు సోమవారం బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజేత విద్యా సంస్థల అధినేత పసుపులేటి అరుణోధర్, ఆర్‌ఎంపీ వైద్యులు ద్రోణాదుల చెంచులు, అధ్యాపకులు పాలూరి అంజిరెడ్డి, థెరిస్సా సేవాసమితి అధ్యక్షుడు ఎస్‌ఎన్ రసూల్, సమితి సభ్యులు పాల్గొన్నారు.









